క్లుప్తంగా

ఘనంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలు



చిలకలూరిపేట: శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ సీపీ గుంటూరు, కృష్ణా, ఎన్‌టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ అభిమానులు, నాయకులు పట్టణంలోని ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి భారీగా నాయకులు, అభిమానులు తరలివచ్చి మర్రి రాజశేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని వాడవాడలా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపే భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యువకులు భారీ బైక్‌ర్యాలీని పట్టణ వీధుల్లో నిర్వహించారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖుల్లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకురాలు నూరి ఫాతిమా, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

కెనరా బ్యాంక్ విద్యాజ్యోతి నగదు ప్రోత్సాహకాలు

నాదెండ్ల: సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నరసరావుపేటలోని అరండల్‌పేట మెయిన్ బ్రాంచి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెనరాబ్యాంక్ విద్యా జ్యోతి నగదు ప్రోత్సాహక బహుమతులను సర్పంచ్ పెరుమాళ్ళపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందించారు. కనపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5–7 తరగతులు చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థినుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి రూ.2,500లు, 8,9, 10 తరగతులకు చెందిన విద్యార్థినులకు రూ.5 వేలు చొప్పున అందించారు. సీనియర్ బ్యాంక్ మేనేజర్ గోపీనాయక్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఒక పాఠశాలకు సామాజికసేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నరసరావుపేటలోని తిలక్ మున్సిపల్ హైస్కూల్‌లో హెచ్‌ఎం నరసింహారావు, అరండల్‌పేట బ్రాంచి మేనేజర్ బొక్కిసం హరనాథబాబు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకూ నగదు ప్రోత్సాహకాలను అందించారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారి అఖిలేష్ ఉన్నారు.

విద్యుత్ వైర్ల దొంగ అరెస్టు

నాదెండ్ల: విద్యుత్ వైర్లు దొంగిలించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గత నెలలో గొరిజవోలు గ్రామంలోని పంట పొలాల్లో స్తంభాలకు ఉన్న విద్యుత్ వైర్లను దొంగిలించినట్లు రైతు శివారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేయగా, మంగళగిరి ప్రాంతానికి చెందిన తుమ్మా ఎర్రకోటయ్య అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. నేరం అంగీకరించటంతో అతని వద్ద చోరీ సొత్తు రికవరీ చేశారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కలిగిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 15 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్‌ఐ సురేంద్రబాబు మంగళవారం తెలిపారు. నాదెండ్ల మండలం కనపర్రుకు చెందిన గాదె రత్నరాజు ఆర్టీసీ బస్టాండ్ వద్ద అక్రమంగా మద్యం కలిగి ఉండటంతో అతన్ని అరెస్ట్ చేశామన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు.

దాతల సహకారం అభినందనీయం

శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమని పొట్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సింగంశెట్టి అన్నపూర్ణమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని పొట్లూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పాఠశాల అభివృద్ధి ప్రదాత గ్రామవాసీ వెంకట్రాయుడు–బిక్షావతి ట్రస్టు చైర్మన్ గడిపూడి వెంకట్రాయుడు పాల్గొని మాట్లాడుతూ జన్మభూమి రుణం తీర్చుకోవటం దేవుడు ఇచ్చిన వరం మన్నారు. పేదరిక నిర్మూలన విద్య ద్వారానే సాధ్యమన్నారు. 2022–23 విద్యా సంవత్సరంలో పదోవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించిన ఆరు మంది విద్యార్థులు మెడబలిమి గ్రీష్మా, గడిపూడి ధాత్రి, తమ్మిశెట్టి స్వరూప, బత్తుల నందిని, అంగులకుదురు ఐశ్వర్యమ్మ, బత్తుల పావనిలకు ఒక్కొక్కరికీ ట్రస్టు తరుపున రూ. 5వేల ఉపకారవేతనం నిమిత్తం అందజేశారు. అలాగే పాఠశాల్లో విద్యార్థులకు రూ.24 వేల విలువ చేసే క్రీడా పరికరాలు అందజేశారు.ఈకార్యక్రమంలో జెఎన్‌టియు మాజీ కులపతి ప్రొఫెసర్ ఉదయ్‌భాస్కర్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కాట్రగడ్డ శ్యాంబాబు దంపతులు, సర్పంచ్ పోపూరి జ్యోతి,వైస్ ఎంపీపీ నంబూరి ప్రభావతి, ట్రస్టు ప్రతినిధులు గోరంట్ల సత్యనారాయణ,గడుపూడి విశ్వనాథం, పాఠశాల పేరెంట్ కమిటి చైర్మన్ గడుపూడి రామారావు,ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకం ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



చిలకలూరిపేట కృష్ణమహల్ సెంటర్‌లో ఉప్పుతో ఏర్పాటు చేసిన దేశ చిత్రపటం



ఈపూరులో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటుతున్న ఎస్‌ఐ, సిబ్బంది



ఎస్ ఎస్ అండ్ ఎన్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరిస్తున్న సుబ్బరాయగుప్త

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

నరసరావుపేట ఈస్ట్: పట్టణంలోని వివిధ విద్యాసంస్థలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో కళాశాల పాలకవర్గ కార్యదర్శి నాగసరపు సుబ్బరాయగుప్త జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం స్వీకరించారు. జేఎన్‌టీయూ–ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ భవన్‌లో అధ్యక్షుడు మానం సుబ్బారావు, శ్రీసత్యసాయి దివ్య మందిరంలో సత్యసాయి సేవా సమితి కార్యదర్శి హరినాథ్‌బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పల్నాడుజిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకర్ బాబు, సిపిఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు కన్నెగంటి రామారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పలువురికి ఉత్తమ పురస్కారాలు

బొల్లాపల్లి: మండలంలో పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవలకుగాను మంగళవారం ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని జిల్లా ఇన్‌చార్జి మినిస్టర్ కె. నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ శివశంకర్ చేతుల మీదుగా బండ్లమోటు ఎస్సై జి. రవికృష్ణ, రెవెన్యూశాఖకు చెందిన ఆర్‌ఐ రామకోటయ్య, రావులాపురం ఉద్యానసహాయకులు ఎస్. గురున్నాధం తదితరులు ఉత్తమ సేవా పురస్కారాలు వీరిని ఆయాశాఖల అధికారులు సిబ్బంది అభినందించారు. ఆజాదికా అమృతసరోవర్‌లో భాగంగా జిల్లాలో రెండేళ్ళకుగాను 75 చెరువులను అభివృద్ధిపరచారు. వీటిలో మండలంలోని వడ్డెంగుంటకు చెందిన చెరువు, నరసరావుపేటలోని లింగంగుంటకు చెందిన చెరువు, రాజుపాలెం మండలంలోని అంచులవారిపాలెం గ్రామాలకు చెందిన చెరువులకు అమృతసరోవర్‌లో భాగంగా అభివృద్ధి పరచినందుకు ఉత్తమ పురస్కారాలు ఆయా మండలాల ఎపివోలు అందుకున్నారు. మండలానికి చెందిన ఎస్. ఆంజనేయరాజు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

చిలకలూరిపేటలో....

చిలకలూరిపేట: మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని పార్టీ నాయకులు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో మహనీయులు అసమాన ధైర్యసాహసాలతో దేశ స్వాతంత్య్రం కోసం పోరాడారని వివరించారు. అలాంటి పోరాట యోధుల స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విడదల గోపీనాథ్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

వివిధ సంస్థల ఆధ్వర్యంలో...

వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో యార్డు చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్ ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దేవినేని శంకరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కోడే సుధారాణి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అర్బన్ పోలీస్ స్టేషన్‌లో అర్బన్‌సీఐ జి. రాజేశ్వరరావు, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో రూరల్ సీఐ వై అచ్చయ్య, ఎస్‌ఐలు, సిబ్బంది జెండా పండుగ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.సుజాత జాతీయ పతాకం ఎగురవేశారు. ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ ప్రాంగణంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈపూరులో...

ఈపూరు : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ఫిరోజ్ ఖాన్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈపూరు సొసైటీ కార్యాలయ పరిధిలోని కొండ్రముట్ల పెట్రోల్ బంక్ వద్ద జాతీయ జెండాను సొసైటీ చైర్మన్ బొల్లా బుజ్జి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఈపూరు సర్పంచ్ చెంచయ్య, కొచ్చర్ల సర్పంచ్ దేవరాజ్, శాకమూరి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో....

వినుకొండ(నూజెండ్ల): భారతదేశ స్వాతంత్య్రం కోసం



కోర్టు ఆవరణలో జాతీయ జెండా వందనం చేస్తున్న న్యాయమూర్తి రామ్మోహన్

నరసరావుపేటలో....

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఆర్డీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, ఖజానా కార్యాలయం తదితర కార్యాలయాల వద్ద ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆయా శాఖల అధికారులకు, ఉద్యోగులకు, పోలీసులకు, ప్రజాప్రతినిధులకు, విద్యార్థులకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని జాతీయ నాయకులు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగఫలంగా లభించిన స్వాతంత్య్రాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. మహనీయుల ఆశ



జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

యాలను, లక్ష్యాలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. దేశం మనకేమిచ్చిందని ఆలోచించకుండా దేశానికి మనమేమి చేశామనే మంచి ఆలోచనతో ఉత్తమ పౌరులుగా భారతదేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. అలాగే డీఎస్‌ఏ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవంలో పాల్గొన్నారు.

ఎందరో మహానుభావులు ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను నేటితరం గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ సువిశాల భారతదేశంలో అందరూ కలసికట్టుగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో, తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బొల్లా పాల్గొన్నారు. జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు.

నూజెండ్లలో...

వినుకొండ(నూజెండ్ల): మండల కేంద్రమైన నూజెండ్లలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జయరామిరెడ్డి జాతీయజెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, తహసీల్దార్ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామ సచివాలయాల్లో, ఆయా సొసైటీ కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు

బొల్లాపల్లి: వెల్లటూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు కెనరా విద్యాజ్యోతి పథకంలో భాగంగా ఉపకారవేతనాలు మంగళవారం అందజేశారు. వెల్లటూరు గ్రామానికి చెందిన కెనరాబ్యాంకు ఆధ్వర్యంలో కెనరా విద్యాజ్యోతి పథకంలో భాగంగా అదేగ్రామానికి చెందిన 5నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 6కి ఉపకారవేతనాలు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ బాలికలను ప్రోత్సహించేందుకు 5,6,7 తరగతులకు రూ.2500, 7,8,9 తరగతులకు రూ.5000 చొప్పున స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రతి ఏటా ఉపకారవేతనాలు అందజేస్తామని బ్రాంచి మేనేజర్ కె.నారాయణ తెలిపారు. ఉపకారవేతనాలను విద్యాకమిటీ చైర్మన్ ఎం. గురున్నాథం, గ్రామ సర్పంచ్ వి. చిన్నవీరయ్య, ఎంపీటీసీ జి. వెంకయ్య, ప్రధానోపాధ్యాయులు ఎస్.కె. ఆలీషా చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి. గురున్నాథం, మాజీ సర్పంచ్ కె.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలో, రూరల్ మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాలపై త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో....

పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి యు. రామ్మోహన్ జాతీయ జెండాను ఎగురవేసి జెండావందనం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరితో పాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పలు కార్యాలయాల్లో....

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మంగాపూర్‌నాథ్, ఎంపీపీ పగడాల జయశ్రీ వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని ఏనుగుపాలెంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల అనంతరం ప్రతిభ గల విద్యార్థులకు ప్రకాష్ గుడ్‌లక్ స్టోర్స్ ఆధ్వర్యంలో 40 జతల బట్టలను అందజేశారు. వాసవిక్లబ్, వనిత క్లబ్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా జ్యోతిరావుఫూలే సాంఘిక సంక్షేమ పాఠశాలలో వేడుకలు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పంపిణీ

గణపవరం శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ సూరా శంకరరెడ్డి, దాతలు కాట్రు వెంకయ్య, పవన్‌కుమార్, అంజలీదేవి అందించిన ఆర్థిక సాయంతో గతేడాది పదో తరగతి పరీక్షల్లో 500 పైబడి మార్కులు సాధించిన 20 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.వెయ్యి చొప్పున ప్రోత్సాహక బహుమతి పంపిణీ చేశారు. 1990–91 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఈ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఒక్కొక్కరికీ రూ.2 వేలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు తులం సుధాకర్, పిల్లి సాగర్‌బాబు, షేక్ ఆదంవలి, హెచ్‌ఎం ఐ.కృష్ణానాయక్, పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, పాఠశాలలు తదితర కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ గావించారు. తహసీల్దార్, మండల పరిషత్, బండ్లమోటు పోలీస్‌స్టేషన్, మండల వనరుల కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వ్యవసాయ సహకార పరపతి సంఘం, పలు పాఠశాలల వద్ద ఎంపీపీ బత్తి రాములు, సొసైటీ అధ్యక్షులు డి.గోవిందునాయక్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బి.గురవయ్య, ఇన్‌చార్జి తహసీల్దార్, ఎంపీడీవో వి.సుధాకర్‌శర్మ, ఎస్‌కే జిలానీ బాషా, ఎస్‌ఐ జి.రవికృష్ణ, సచివాలయాల వద్ద సర్పంచ్‌లు శిఖా జోత్స్న, ఎం.చినవీరయ్య జెండాను ఆవిష్కరించారు.

రొంపిచర్లలో....

రొంపిచర్ల: మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ వెంకట్రావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంకారావు, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్‌ఐ మణికుమార్ పతాకాలను ఎగురవేయగా, వైద్యశాలల్లో, సొసైటీ కార్యాలయాలల్లో, పంచాయతీ సచివాలయాలల్లో ఆయా సర్పంచ్‌లు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. రొంపిచర్లలో సెయింట్ ఫిలోమీనాస్ పాఠశాల విద్యార్థులు గ్రామంలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్‌ఎంపీ వైద్యులు మెండు సత్యనారాయణ నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో ఎండీవో మాధ్యుబాబు, డాక్టర్ స్వాతి, ఎంఈవో కేవీ బాబురెడ్డి, పడాల చక్రారెడ్డి, పీడెం హుస్సేన్, తవనం రామిరెడ్డి, గడ్డం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



వినుకొండలో జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఎమ్మెల్యే బొల్లా

ఇరువురికి జిల్లా ఉత్తమ అవార్డులు

వినుకొండ(నూజెండ్ల): స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నరసరావుపేట పట్టణంలో జరిగిన వేడుకల్లో ఇరువురికి జిల్లా ఉత్తమ అవార్డులు లభించాయి. నూజెండ్ల మండలం వి.అప్పాపురం రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులుగా ఉత్తమ విధులు నిర్వహిస్తున్న పగడాల అశోక్ కలెక్టర్ శివశంకర్, పౌరసరఫరాల శాఖ మంత్రి కె.నాగేశ్వరరావు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ వీఏఏగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌ను పలువురు అభినందించారు. వినుకొండ డిపోలో ఏపీఎస్ ఆర్టీసీ విజిలెన్స్, సెక్యూరిటీ విభాగానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ రవిబాబు పల్నాడు జిల్లా ఆర్టీసీ రీజియన్ పరిధిలో రెండు ఉత్తమ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా రవిబాబును ఆర్టీసీ అధికారులు, సిబ్బంది అభినందించారు.



చిలకలూరిపేటలో జాతీయ పతాకం ఎగురవేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



గీతమ్స్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో చిన్నారులు



రొంపిచర్లలో మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ



రొంపిచర్లలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



బొల్లాపల్లిలో జెండాకువందనం చేస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్



బండ్లమోటు పోలీస్‌స్టేషన్‌లో జెండాకు వందనం చేస్తున్న ఎస్‌ఐ జి. రవికృష్ణ

విద్యతోనే మనిషి ఉన్నతి

నాదెండ్ల: ఎంత సంపద ఉన్నా విద్య మాత్రమే మనిషి ఉన్నతికి దోహదపడుతుందని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. నాదెండ్ల మండలం, కనపర్రు శివారు మైనంపాడులోని నైస్ పాఠశాలను మంగళవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో పాల్గొన్నారు. జాతీయ జెండా ఎగురవేశారు. పాఠశాల ఫౌండర్ పి.పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యతో సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. తన సోదరియైన రుద్రమదేవికి ఈ పాఠశాలతో ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తు చేశారు. తల్లిదండ్రులు లేని అనాధలకు ఈ పాఠశాల చేస్తున్న సేవలకు గాను ఫౌండర్ పూర్ణచంద్రరావు, సిబ్బందిని ప్రశంసించారు. స్వాతంత్య్రం కోసం పోరాడిన ఎందరో మహనీయుల త్యాగాన్ని విద్యార్థులకు వివరించారు. వారి స్ఫూర్తితో జీవితంలో సమాజ ఉన్నతికి కృషి చేయాలని కోరారు. విద్యార్థుల తోడ్పాటుకు తనవంతు సహాయం చేస్తానని హామీనిచ్చారు. అనంతరం పాఠశాలలో ఉన్న గ్రంథాలయాన్ని సందర్శించి నూతన పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుబ్బారావు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



జాతీయ జెండా ఎగురవేస్తున్న నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

కొండవీడులో ఉచిత వైద్యశిబిరం

నరసరావుపేట ఈస్ట్: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ కొండవీడు ఈఎన్‌టీ హాస్పిటల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరంలో 190 మందికి వైద్యసేవలు అందజేసి సుమారు రూ.1.50 లక్షల మందులను ఉచితంగా అందజేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరీక్షలు చేసిన వారిలో 25 మందికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్లు రామ్మోహనరెడ్డి, శ్రీవర్షిని, కల్యాణ్, శ్రీధర్‌రెడ్డి పరీక్షలు చేయగా మేనేజర్ మహేష్, ఫార్మసిస్టు స్వామి పాల్గొన్నారు.





నాదెండ్లలో జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ మస్తాన్‌రావు, ఎంపీపీ రాణి



నూజెండ్లలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ జయరామిరెడ్డి